క్లుప్తంగా

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

వలిగొండ : ప్రజలు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మోగిలిపాకలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, రమేష్, ఘంట హరికృష్ణ, జడిగ మల్లయ్య, మర్ల లక్ష్మయ్య, జక్కుల శంకరయ్య భిక్షపతి పాల్గొన్నారు.

గోశాలకు భూమి పూజ

మోటకొండూర్ : మండలంలోని చాడ గ్రామంలో శ్రీభీమలింగేశ్వర స్వామి దేవాలయంలో గోశాల ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తుల సహకారంతో గోశాలను నిర్మిస్తున్నట్లు గ్రామసర్పంచ్ మల్గ ఎట్టమ్మ తెలిపారు. కార్యక్రమంలో మల్గ సిద్దులు, జెక్క యాదిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, మహేందర్‌రెడ్డి, బాలయ్య, మురళీ, మహేష్, జయంత్‌రెడ్డి ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ..

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్ పేటలో మెయిన్ రోడ్డు వద్ద శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు నరసింహమూర్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశికంటి లక్ష్మీనర్సయ్య, భిక్షమయ్య, కల్వల స్వామి, సూదగాని భాస్కర్, బూరుగు రమేష్, బి. బంగారురెడ్డి, బూరుగు వెంకన్న, అంజయ్య, బూరుగు యాదగిరి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, హార్లిక్స్, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు అంతటి విజయలక్ష్మీబాలరాజు, ఆలె నాగరాజు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీరాములు, భాగ్యమ్మ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో శుక్రవారం హెల్ప్ ఏజ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు ఒక వీల్‌చైర్, 4వాకర్స్, 33 చేతికర్రలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.షద్రక్ మాట్లాడుతూ.. హెల్ప్ ఏజ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ వృద్ధుల కోసం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నోముల వజ్రం, అంజిరెడ్డి, వాసుదేవ, సౌందర్య, స్థానికులు బుచ్చిరెడ్డి, లక్ష్మయ్య, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామంలో అరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి శుక్రవారం 100మంది వృద్ధులకు చేతికర్రలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ల కర్నాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గడీల నర్సింహులు, సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల పోచయ్య, నర్సింహులు, యాదగిరి, చంద్రారెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

భువనగిరి : బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని ది యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మందడి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బ్యాంకు ఆవరణలో జరిగిన 49వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ఖాతాదారులు ఏదైనా ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు బ్యాంకు రూ. 50వేలు బీమా సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కోల్పుల వివేకానంద,డైరెక్టర్స్ చల్లగురుగుల రఘుబాబు, నువ్వుల సుధాకర ఆబోతుల గండేశ్వర్‌రావు, సోమ రాజిరెడ్డి, మంచికంటి రవికుమార్, మంచాల ప్రభాకర్, సీఈఓ నవిత పాల్గొన్నారు.

విజయయాత్రను జయప్రదం చేయాలి

భువనగిరి : వచ్చే నెల 6న పట్టణంలో నిర్వహించనున్న వీర హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విజయ యాత్ర బైక్ ర్యాలీకి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించాలన్నారు. అనంతరం బైక్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, మనోహర్, మల్లికార్జున్, శ్రీనివాస్, పాదరాజు మనోజ్, భాను, వినయ్, అవినాష్, బాలరాజు, గీస ఆనంద్, పాండు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని చిన్నగూడెంలో ముత్యాలమ్మ, మారెమ్మ దేవాలయ వార్షిక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుమలరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, దిగోజు నర్సింహచారి, సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, తండ శ్రీశైలం పాల్గొన్నారు.

ఆహ్లాదానికి వేదికలు

- బీబీనగర్, కొండమడుగు, జలాల్‌పురంలో పార్కులు
- అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు
- నడక, సైక్లింగ్ కోసం పాత్‌వేలు
- ఆహ్లాదం పంచేందుకు గ్రీనరీ, తీరొక్క చెట్లు

బీబీనగర్ : మారుతున్న జీవన విధానం, ఉరుకుల పరుగుల ప్రపంచంలో ఎంతో మంది మానసిక ఒత్తిడి, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వీటి నుంచి బయట పడేందుకు నడక, ఇతర వ్యాయామాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆక్సిజన్ కోసం పరుగులు పెడుతున్న ప్రజలకు ఆహ్లాదం పంచుతున్నాయి ఫారెస్టు పార్కులు. ప్రజలకు ఉపశమనం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ ఫారెస్టు బ్లాక్స్‌కు శ్రీకారం చుట్టింది,

మూడు పార్కులు ఏర్పాటు

హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నటువంటి మండలంలోని బీబీనగర్, కొండమడుగు గ్రామాలతో పాటు భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్‌లో గల అటవీశాఖ స్థలాల్లో మూడు పార్కులను ఏర్పాటు చేశారు. బీబీనగర్‌లో 104.31 హెక్టార్లు, కొండమడుగులో 115.80 హెక్టార్లు, జలాల్‌పురంలో 301.90 హెక్టార్ల విస్తీర్ణంలో పార్కులను నిర్మించారు. బీబీనగర్‌లోని పార్క్ చుట్టూ 5 కిలో మీటర్లు, కొండమడుగు పార్క్ చుట్టూ 10 కిలో మీటర్ల మేర ప్రహరీలను కూడా నిర్మించారు. ఒక్కో పార్క్‌లో 4,500 నుంచి 5వేల వరకు మొక్కలు నాటారు.



కొండమడుగులోని పార్క్ ముఖద్వారం



పార్క్ లోపల ఏర్పాటు చేసిన వేదిక

పర్యాటకులను ఆకర్షించేలా సౌకర్యాలు

ఇంతకాలం చెట్ల పొదలతో ఉన్న అటవీ శాఖ స్థలాలు ప్రకృతి రమణీయతను సంతరించుకున్నాయి. స్థానికులతో పాటు హైదరాబాద్ జంటనగరాల ప్రజలు ఇక్కడికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. వీరికి ఆహ్లాదం, ఉల్లాసం కలిగించేందుకు పార్కుల్లో వివిధ సౌకర్యాలు సమకూర్చారు. గ్రీనరీ, తీరొక్క చెట్లతో పాటు వాకింగ్, సైకిలింగ్ కోసం పాత్‌వేలు నిర్మించారు. సందర్శకులు వన భోజనాలు ఏర్పాటు చేసుకునేందుకు రచ్చబండలు ఏర్పాటు చేశారు. పార్కులను మరింతగా అభివృద్ధి చేసి ప్రవేశ రుసుం వసూలు చేసేందుకు హెచ్‌ఎండీఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

పార్క్ చాలా బాగుంది



మా గ్రామ పరిధిలో గల ఫారెస్టు స్థలంలో నిర్మించిన పార్క్ చాలా బాగుంది. ఇందులో వివిధ రకాల చెట్లు కనువిందు చేస్తున్నాయి. మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు ఆహ్లాదం పంచుతున్నాయి.

– కడెం లతరాజేష్‌బాబు, సర్పంచ్, కొండమడుగు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన వివిధ గ్రామాల సర్పంచ్‌లకు ప్రశంస పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించారు. షాదీఖానాలో 45మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేయడమే ప్రజాప్రతినిధులు పరమావధిగా భావించాలన్నారు. ఐదు విడతల్లో జరిగిన పల్లెప్రగతి కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని జాతీయస్థాయిలో ఇచ్చే అనేక అవార్డులు తెలంగాణ పల్లెలకు దక్కుతున్నాయని తెలిపారు. వెల్లంకి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికై జాతీయస్థాయి పురస్కారానికి పోటీలో నిలువడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఏపీడీ నా గిరెడ్డి,ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ఎంపీఓ రాజు, సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, గుత్తా న ర్సింహ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ధర్నె రాణి, కాటెపల్లి సిద్దమ్మ, యామిని, ప్రకాష్, సుజాత, కవిత, సంధ్య, మహేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, క్రిష్టారెడ్డి, రేఖ యా దయ్య, ఎంపీటీసీలు నర్సింహ, మహేందర్‌రెడ్డి, రమేష్, సతీష్ ఉన్నారు.



జాతీయ పంచాయతీ అవార్డులు అందుకున్న సర్పంచ్‌లతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రయోగాలతో మరింత నైపుణ్యం

రాజాపేట : విద్యార్థులు చదువుతోపాటు మరింత నైపుణ్యం సంపాదించేందుకు ప్రయోగాలు చేయాలని ఎంపీపీ గోపగాని బాలమణి, డిటైడ్ ఎంఈఓ బల్ల దామోదర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏటీఎల్ ఫెస్ట్ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ దాచపల్లి రాజు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, మల్లెమాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. . హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు, 20వ వార్డు , 35వ వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని పరువు నష్టం కేసులో ఇరికించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతిఒక్కరిపై కేసులు పెట్టడం బీజేపీ ప్రభుత్వానికి అనావాయితీగా వస్తుందన్నారు. ప్రభుత్వం వైఫల్యాలపై ప్రశ్నించే వారిపై సిట్ విచారణ చేయించడం సరైనా పద్ధతికాదన్నారు. పాదయాత్రలో భాగంగా జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఇస్త్రీ డబ్బా వద్ద ఇస్త్రీ చేసి రజకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, బీసుకుంట్ల సత్యనారాయణ, పచ్చర్ల జగన్‌మోహన్, కైరంకొండ వెంకటేశం, గుర్రాల శ్రీనివాస్, చల్లగురుగుల రఘుబాబు, బెండే లాల్‌రాజు పాల్గొన్నారు.



ఇస్త్రీ చేస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : వడ్డెర కులస్తులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొలుసుల కొండయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వడ్డెర్ల జీవన స్థితిగతులు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర విద్యార్థులకు బీసీ గురుకులాల్లో ప్రత్యేక కోటా కేటాయించాలన్నారు. అదే విధంగా డబుల్ బెడ్‌రూం పథకంలో వడ్డెర్లకు మొదటి ప్రాధాన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గొలుసుల రవి, గౌరవ అధ్యక్షుడు గొలుసుల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి వల్లపు దుర్గయ్య, నాయకులు గొలుసుల అయిలయ్య, పశువుల చెన్నయ్య పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

గుండాల : క్షయ వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు యూనిస్, సీహెచ్‌ఓ భాషయ్య అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్యం ఆధ్వర్యంలో శుక్రవారం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం స్వర్ణలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : క్షయవ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని బీనగర్ ఏయిమ్స్ పల్మానాలజిస్ట్ మహేష్ అన్నారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీలో శుక్రవారం పలువురి రోగులకు క్షయ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఏయిమ్స్ డాక్టర్ రామ్ ప్రసాద్, డాక్టర్ శ్రావణ్ కుమార్, సుమతి, ప్రవీణ్ భార్గవి పాల్గొన్నారు.



బొమ్మలరామారం : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ మహేష్

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు బహుమతులు అందజేత

భువనగిరి : పట్టణంలో సచిన్‌స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని బొల్లేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఎవరెస్టు పర్వరోహికురాలు అన్వితారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయులు విజేందర్‌రెడ్డి, పద్మలత, స్వామి, శ్రీనివాసచారి, మున్ని , గోదావరి, రాజేశ్వరీ, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్స్ నిర్వహనకు విరాళం

బొమ్మలరామారం : మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ నిర్వాహనకు మండలంలోని జలాల్‌పూర్ సర్పంచ్ సంగిశెట్టి వెకంటేష్ శుక్రవారం రూ.26 వేలు, మర్యాల సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ రూ.10 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, ఎంపీటీసీలు నర్సింహులు, శ్రీహరి, బోయిని లతా నర్సింహ్మా, ఉమ్లా నాయక్, సర్పంచ్ మహేష్ గౌడ్, గోవింద్, సరియా, ఉప సర్పంచ్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ..

వలిగొండ : మండలంలోని కేర్చిపల్లిలో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మండలంలోని మోగిలిపాకకు చెందిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి, ఆలయ కమిటీ చైర్మన్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి రూ. 25,000లు, అదే గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి రూ. 25,000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు, శోభ, మద్దెల శంకరయ్య, మద్దెల రవి, కాలుకూరి రాములమ్మ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): ఈ నెల 28న నిర్వహించనున్న సీపీఎం బహిరంగసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ఆవిష్కరించారు. మండలంలోని కూరెల్ల, పల్లెర్ల, ఆత్మకూరు(ఎం)లో గ్రామ శాఖల సమావేశం కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గోపాల్‌రెడ్డి, బుగ్గయ్య, గున్నబోయిన స్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మార్చి 28న భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొక్కొండ లింగయ్య, మాతయ్య, వెంకటేశం, నాగరాజు, గుంటి శ్రీశైలం, రామోజీనాయక్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌తో ఆరోగ్య భరోసా

ఆత్మకూరు(ఎం): ఆయుష్మాన్ భారత్‌తో ఆరోగ్యానికి భరోసా ఉంటుందని స్వామి వివేకానంద సొసైటీ చైర్మన్ తుమ్మల మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగరాజుపల్లిలో వివేకానంద సొసైటీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డు ఉచిత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గజరాజు కాశీనాథ్, రాగటి మత్స్యగిరి, అంబోజు రమేష్, వై. కిరణ్‌రెడ్డి, ఎం. కృష్ణారెడ్డి, భారతమ్మ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

రాజాపేట : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ అన్నారు. మండలంలోని రేణికుంట, రాజాపేట, కుర్రారం, పాముకుంట తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ్ పక్వాడా కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఆండాలు, రమణ, అంగన్‌వాడీ టీచర్లు, స్వప్న, భాగ్య, పార్వతి, భారతి, దేవిక, జ్యోతి, మాధవి, శాంత పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వేములకొండ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాలో భాగంగా శుక్రవారం అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పి.సువర్ణ,వైద్య సిబ్బంది వినోద, కృష్ణవేణి, సూర్యకళ, వరమ్మ పాల్గొన్నారు.

గుండాల : పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ యూనుస్, సీహెచ్‌ఓ భాషయ్య, ఏఎన్‌ఎం స్వర్ణలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అవార్డుల ప్రదానం

వలిగొండ : జాతీయ పంచాయతీ పురస్కారం - 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన 11 గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నూతి రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి సాధన అవార్డులు, ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సూపరింటెండెంట్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జాతీయ పంచాయతీ పురస్కారానికి ఎంపికైన మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, ఈదమ్మ, శ్రీహరి,లత నర్సింహ్మ, మూడ్ భూలీ, సర్పంచ్‌లు గణేష్, వెంకటేష్, దామోదర్, వసంత,సరియా,లక్ష్మి, కళ, కవిత,మంజుల, గోవింద్, నవీన్, పుష్పమ్మ, బీరప్ప, రమాదేవి,కవిత తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : జాతీయ పంచాయతీ పురస్కారం - 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం రాత్రి తిరుమలగిరిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేశారు. అవార్డుల అందుకున్న వారిలో సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, ఎలుగు శోభ, దండెబోయిన మల్లేషం, బత్తిని తిరుమలేష్, అండెం రజిత, ఉప్పల లక్ష్మి, రాంపాక నాగయ్య, పేలపూడి మధు, పైళ్ల విజయ, వర్రె కవిత ఉన్నారు.

మోటకొండూర్: జాతీయ పంచాయతీ పురస్కారం - 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డిలు అవార్డులు అంజదేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీఓ కిషన్, సర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, పన్నాల బాయమ్మ, మంత్రి రాజు, మల్గ ఎట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన 18గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను శుక్రవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీటీసీల, బాలచందర్, రవికుమార్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జాతీయ పంచాయతీ పురస్కారం - 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన 14 గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుదుల నగేష్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ సలీం సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మిప్రసాద్, వంగాల శ్రీశైలం, సమరసింహారెడ్డి, పులగం పద్మాయాదిరెడ్డి, లావణ్యనర్సింహులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : జాతీయ పంచాయతీ పురస్కారం - 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన 16 గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీమగాని రాములు, కవిత, ఆరె స్వరూప, అరుణ, పద్మ, దీరావత్ బుజ్జి, బైరగాని పుల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: జాతీయ పురస్కారాలకు ఎంపికైన మండలంలోని 16 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను శుక్రవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పీటీసీ వైస్ చైర్మన్ బీకు నాయక్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్,ఎంపీడీఓ ఉమాదేవి, ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, సర్పంచ్‌లు పడాల వనితశ్రీనివాస్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, పోగుల ఆంజనేయులు, యాట పోషమణిపెంటయ్య, సత్యనారాయణ, మంజుల, మల్లప్ప, ఎంపీటీసీలు మోహన్ బాబునాయక్, కరుణాకర్ పాల్గొన్నారు.

గుండాల : జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన మండలంలోని గంగాపురం గ్రామ పంచాయతీ సిబ్బందిని శుక్రవారం సర్పంచ్ దార సైదులు, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజూల, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : పురస్కారాలతో సర్పంచ్‌లు, అధికారులు



తుర్కపల్లి: అవార్డులు, ప్రశంస పత్రాలతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు



వలిగొండ : పంచాయతీ అవార్డులు అందజేస్తున్న ఎంపీపీ రమేష్, డీఎల్‌పీఓ సాధన



బొమ్మలరామారం : పురస్కారాలు అందుకున్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు



ఆలేరురూరల్ : అవార్డులు అందుకున్న సర్పంచ్‌లతో జెడ్పీటీసీ కుడుదుల నగేష్



బీబీనగర్ : అవార్డులు ప్రశంసా పత్రాలతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు



మోటకొండూర్ : అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు



గుండాల : పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీఓ



మోత్కూరు : అవార్డు అందుకుంటున్న సర్పంచ్ రాంపాక నాగయ్య

పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.10వేల సహాయక పునరావృత చర్యలు చేపట్టాలని నిర్ణయించారన్నారు. అందుకు రూ.288కోట్లు ప్రభుత్వ విడుదల చేసిందన్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన కౌలు రైతులు కూడా తమ వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని సూచించారు. ఆమె వెంట రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, రైతు సమితి జిల్లా సభ్యుడు బీసు ధనలక్ష్మి, ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వరావు, ఏఓ ఎన్.శిల్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు గడ్డమీది రమేష్‌గౌడ్, పంజాల వెంకటేష్, సోలిపురం అరుణ, నాతి రాజు, నాతి స్వామి, బూడిద శేఖర్, భాష బోయిన ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.



అకాల వర్షానికి దెబ్బతిన్న పొలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత



రామన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన చిలుకూరి నాగమల్లేశ్వరీ భర్త స్వామి ఇటీవల మృతి చెందాడు. నాగమల్లేశ్వరీ బాల్యమిత్రులు సమకూర్చిన రూ. 64,500ల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాల మహేష్, తాటిపాముల శివకృష్ణ, నకిరేకంటి ఉపేందర్, కొయ్యలకారి రాము, అంభవ, సులోచన, అశ్విని, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామానికి చెందిన పెద్దోళ్ల సిద్దమ్మ ఇటీవల మృతి చెందింది. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్‌లు శుక్రవారం మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మాయకోటి రాజు, ఉప సర్పంచ్ కాడిగల్ల స్వామి, వార్డు సభ్యులు మార్క శివ, నాయకులు జెన్న సిద్దులు, పోచంగల్ల అశోక్, మల్లేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

భువనగిరిటౌన్ : ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌లో ఉన్న టీటీఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు మిరియాల దామోదర్, మైలారం సత్తయ్య మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కర్, వెంకటచారి, లక్ష్మీనర్సింహారెడ్డి, వెంకట్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : దివ్యాంగులు రాయితీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని చేనేత టై అండ్ డై అసోసియేషన్ తడక రమేష్, యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ అన్నారు. యాదగిరిగుట్ట డిపో సహకారంతో చేనేత టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బస్‌పాస్ మేళాను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వెంకటేశ్, అసోసియేషన్ ప్రధానకార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు దోర్నాల శేషగిరి, సహాయ కార్యదర్శి కర్నాటి నర్సింహ, విష్ణు, సీత లక్ష్మణ్, ఈపూరి ముత్యాలు, నర్సింహ, ఉప్పలయ్య, బాల్‌రాజు, సీత భవానీ, పాండురంగం పాల్గొన్నారు.



బస్‌పాస్‌లు అందజేస్తున్న తడక రమేష్